# కమటం నాగేశ్వరావు సేవలు అభినందనీయం:ప్రధానాచార్యులు డా.టి.రాములు

### ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ విజయవంతం



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** విద్యార్థులకు కేవలం భాషా నైపుణ్యాలే కాకుండా వ్యక్తిత్వ వికాసం,ఆత్మవిశ్వాసం,కమ్యూనికేషన్ సామర్థ్యం వంటి అంశాలలో కూడా మార్గనిర్దేశం చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు కమటం నాగేశ్వరావు సేవలు అభినందనీయమని ప్రధానాచార్యులు డా.టి.రాములు అన్నారు.మధిరలో నిర్వహించబడుతున్న ముదిగొండ సాంఘిక సంక్షేమ పాఠశాల,కళాశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు కమటం నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఆన్లైన్,ఆఫ్లైన్ శిక్షణ ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ 278 వ బ్యాచ్ ను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరావు ను అధ్యాపకులు,ఉపాధ్యాయులు, ట్రైనర్స్ ప్రత్యేకంగా అభినందించి సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్,పర్సనాలిటీ డెవలప్మెంట్, కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్,మోటివేషన్ గైడెన్స్, మెంటల్ వెల్ బీయింగ్ కౌన్సిలింగ్,కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ ట్రైనింగ్ వంటి కీలక రంగాలలో విశేషమైన నైపుణ్యాలను సంపాదించారని వెల్లడించారు.శిక్షణ నిర్వహించిన సంస్థకి,ట్రైనర్స్ కి నాగేశ్వరావు కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాలలకు బెంచీలు వితరణ చేసిన ఎమ్మెల్యే రమణారెడ్డి



**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :** కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని రామారెడ్డి మండలంలోని అన్నారం ఉన్నత పాఠశాలకు 50 డ్యూయల్ డెస్క్ బెంచీలు, రెడ్డిపేట ఉన్నత పాఠశాలకు 90 బెంచిలు, రెడ్డిపేట్ తండా ఉన్నత పాఠశాలకు 50 బెంచీలు, మద్దికుంట ఉన్నత పాఠశాలకు 25 బెంచీలు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి అందజేశారు, రెడ్డిపేట్, అన్నారం, మద్దికుంట, తండా గ్రామ సర్పంచులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంఈఓ ఆనందరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రమణారెడ్డి ని అభినందిస్తూ విద్యార్థులకు చక్కని సౌకర్యార్థం బెంచీలు డొనేట్ చేయడం సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# దిశా సమావేశం.. అభివృద్ధి దిశగా చర్చ




- కేంద్ర పథకాల అమలుపై సమీక్ష
- నియోజకవర్గ సమస్యలు అధికారుల ముందుకు

**అశ్వారావుపేట, ఏప్రిల్ 08 రాజముద్ర న్యూస్:**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి దిశా కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షత వహించారు. కేంద్ర పథకాల అమలు, ప్రగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అంశాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారులు, తాగునీరు, గృహనిర్మాణం, విద్య, వైద్య సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. పోడు భూములు, విద్యుత్ సమస్యలు, ఆరోగ్య అంశాలపై చర్చించారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలు పారదర్శకంగా వేగంగా అమలు కావాలని అధికారులను కోరారు.



# ఇళ్లు ఆశ

- పల్లె–పట్టణం చర్చ
- రెండో దశకు ఎదురుచూపులు
- పేదలకు అవినీతి రహిత పథకం కావాలి

**అశ్వారావుపేట, ఏప్రిల్ 08 రాజముద్ర న్యూస్:**

ఇందిరమ్మ గృహాల పథకం పల్లె నుంచి పట్టణం వరకు పేద ప్రజలకు ఆశల సూత్రంగా మారింది. మొదటి దశలో దాదాపు 3500 ఇళ్ళు కేటాయించి నిర్మాణం, గృహప్రవేశాలు పూర్తయిన తర్వాత, ప్రజల జీవితాల్లో మార్పు సుమారు కనిపిస్తోంది. చిన్న కుటుంబాల నుండి పెద్ద కుటుంబాల వరకు గృహ సౌకర్యాలు అందినపుడు వారి ఆర్థిక భారం కొంతగా తగ్గినట్లు తెలుస్తోంది. రెండో దశలో ఇల్లు పొందుతారని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అశ్వారావుపేట నియోజకవర్గంలోని గిరిజన గ్రామాలు, తండాల ప్రజలలో ఈ చర్చలు, అంచనాలు వేడుకల వలె కొనసాగుతున్నాయి. స్థానిక నాయకులు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఆలస్యాలు, నిర్లక్ష్యం పేదల ఆందోళనను మరింత పెంచుతున్నాయి. ప్రభుత్వం రెండో దశ ఇల్లు కేటాయింపులు త్వరలో జరిగేలా ప్రకటించినప్పటికీ, ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రజల ఎదురుచూపులు ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ఇల్లు అందే ప్రక్రియలో నిబంధనలు, సరైన పద్ధతులు పాటించడంలో జాగ్రత్తలు తక్కువగా ఉన్నట్లు స్థానికులు గుర్తించారు.కొత్త పథకం కొంతమేర ఫలితాలను చూపినా, ఎక్కువ నిధులు కేటాయించి, మరింత మందికి ఇళ్ళు అందిస్తే పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. అవినీతి రహితంగా, సమర్థవంతంగా ఈ ఇళ్ల కేటాయింపు జరగడం ద్వారా, పేదలు తమ భవిష్యత్తును సురక్షితంగా చూసుకోగలరు. ప్రజలు, ప్రత్యేకంగా నిరుపేద కుటుంబాలు, ఈ పథకం ద్వారా గృహ భద్రతను పొందాలని ఆశిస్తున్నారు.

# 108 సేవల తనిఖీ

**సత్తుపల్లి, ఏప్రిల్ 08 రాజముద్ర న్యూస్:**

వేంసూరులో 108 అంబులెన్స్ సేవలపై సమగ్ర తనిఖీ నిర్వహించారు. హైదరాబాద్ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆడిటర్లు ఫకీరు దాస్, వెంకటేశ్వర్లు సేవల పనితీరును పరిశీలించారు. అంబులెన్స్‌లోని వైద్య పరికరాల పనితీరు, మందుల నిల్వలు, గడువు తేదీలు, నిర్వహణ రికార్డులను సవివరంగా తనిఖీ చేశారు. సిబ్బంది విధి నిర్వహణపై సమీక్ష చేపట్టారు.ఈ తనిఖీలో ఇఎంటి తేనేటి మురళీకృష్ణ, పైలెట్ కొండ్రు రవి పాల్గొన్నారు. జిల్లా 108 మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ హాజరయ్యారు. సేవల నాణ్యత మెరుగుదల లక్ష్యంగా తనిఖీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.



# ఆర్టీసీ సిబ్బందికి ఆరోగ్య అవగాహన




**సత్తుపల్లి, ఏప్రిల్ 08 రాజముద్ర న్యూస్:**

సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తార్నాక ఆసుపత్రి వైద్యుడు సిహెచ్ శ్రీనివాస్ ఉద్యోగులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డ్రైవర్లు, కండక్టర్లకు వ్యాధులు, నివారణ చర్యలు, జీవనశైలి మార్పులు, వ్యాయామ ప్రాముఖ్యత వివరించారు. మానసిక ఆరోగ్యం, రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తెలియజేశారు. మద్యపానం, ధూమపానం దూరంగా ఉంటే ఆరోగ్యం మెరుగవుతుందని చెప్పారు.అత్యవసర సమయంలో సిపిఆర్ విధానం చూపించారు. ఉద్యోగులకు బిపి పరీక్షలు నిర్వహించి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, ఏఎంఈ సాహితి, హెల్త్ వాలంటీర్ నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్రాంతి పరిస్థితి

- సీనియర్ నేతల సహనం
- వైద్య సూచనలు పాటించాలి

**అశ్వారావుపేట, ఏప్రిల్ 08 రాజముద్ర న్యూస్:**

గుండె సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు బండారు మహేష్‌ను తిరుమలకుంట ప్రాంతంలోని సీనియర్ నాయకులు పరామర్శించారు.సీనియర్ నాయకులు జుజ్జూరి దుర్గారావు, సర్పంచ్ కోర్స రాజేష్, ఉప సర్పంచ్ పానుగంటి శ్రీను, బొడ్డు సత్తిబాబు, గడ్డం యేసు తదితరులు మహేష్‌ను కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని వారంతా సూచించారు. సంఘం నేతలు ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాక్షేత్రంలో కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆకాంక్షిస్తూ, ఆరోగ్యం మెరుగ్గా ఉండాలని ప్రార్థించారు.





# ఈద్ సంబరాలు

- కొత్తగూడెం ప్రజల ఐక్యత
- మత భేదం లేని స్నేహం

**కొత్తగూడెం, ఏప్రిల్ 08 రాజముద్ర న్యూస్:**

కొత్తగూడెం ప్రాంతంలోని, పి వి కె–5 ఇన్క్లైన్‌లో రంజాన్ ఈద్ పండుగ ఘనంగా జరుపుకుంది. అధికారులు, ఉద్యోగులు, స్థానిక సంఘాల ప్రతినిధులు పరస్పర శుభాకాంక్షలు తెలిపారు.జి.ఎం షాలెం రాజు ఈ పండుగ పరస్పర గౌరవం, ప్రేమ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. మత భేదాలు లేకుండా అందరూ ఒకరినొకరు గౌరవించడం సమాజ అభివృద్ధికి ముఖ్యమని గుర్తుచేశారు. ఇలాంటి కార్యక్రమాలు అధికారుల, ఉద్యోగుల మధ్య ఐక్యతను బలపరుస్తాయని తెలిపారు. ముఖ్య అతిథి బసీద్ ఈద్ మిలాప్ కార్యక్రమాలు పరస్పర ప్రేమ, స్నేహభావం పెంపొందిస్తాయని, సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని చెప్పారు. కార్యక్రమంలో మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, సంఘ ప్రతినిధులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటో బంధం ...కూలీల కష్టం

- పని ఉంది – వేతనం లేదు
- ఫోటో లోపం – చెల్లింపుల ఆగింపు
- నెలల తరబడి నిరీక్షణ

**అశ్వారావుపేట, ఏప్రిల్ 08 రాజముద్ర న్యూస్:**

ఉపాధి హామీ కూలీల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. పని చేసినా వేతనం అందని దుస్థితి నెలకొంది. ఫోటో నమోదు లోపాల వల్ల కూలీల శ్రమ విలువ కోల్పోతూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పని దినాల్లో తీసిన ఫోటోలు సిస్టమ్‌లో కనిపించకపోవడంతో చేసిన పనికీ గుర్తింపు లేకుండా పోతున్నదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోని గ్రామాలు, తండాలలో ఇదే సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. అశ్వారావుపేట మండలంలోని గిరిజన గ్రామాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. పని చేయడానికి సిద్ధంగా ఉన్నా ఫోటో సమస్యల వల్ల పనులు నిలిచిపోతున్నాయని కూలీలు చెబుతున్నారు. ఫోటోలు పడకపోవడం, సాంకేతిక లోపాలు తలెత్తడం వల్ల పని నమోదు కాకపోవడం కూలీల మెడకు బారువైన బంధంగా మారింది. గ్రామపంచాయతీల్లో ఒకే ఫీల్డ్ అసిస్టెంట్ ఉండటం వల్ల పర్యవేక్షణ సరిగా లేకపోవడం సమస్యను మరింత పెంచుతోంది. ప్రజలకు ఫోటో విధానంపై అవగాహన తక్కువగా ఉండటం కూడా ఇబ్బందులకు కారణమవుతోంది. అధికారులు సరైన మార్గదర్శకత్వం ఇవ్వకపోవడంతో గందరగోళం నెలకొంది.జానెడు పొట్ట కోసం బారెడు కష్టాలు పడే కూలీలు చేసిన పనికైనా తక్షణమే వేతనం చెల్లించాలని కోరుతున్నారు. నెలల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పని చేసిన రోజుకే డబ్బులు వచ్చేలా


MAHATMA GANDHI NATIONAL RURAL EMPLOYMENT GUARANTEE ACT
Wage Slip 2025-2026

Village: Gandla Gudem
Panchayat: GANDLA GUDEM
Block: ASWARAOPETA
District: Bhadradri Kothagudem

The amount of Rs. 1812 earned by you in 6 days work done under MGNREGA from date 23/02/2026 to 01/03/2026 would be deposited to your Bank/Postoffice - Andhra Pradesh Grameena Vikas Bank(APGV0004129) Saving Bank Account No. ******2278

చర్యలు తీసుకోవాలని, సరైన వేతనాలు అందించాలని, ఫోటో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

# పూలే జయంతి

**కొత్తగూడెం, ఏప్రిల్ 08 రాజముద్ర న్యూస్:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఈ నెల 11న ఘనంగా జరుగనున్నాయి.వేదిక ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ, అతిథుల ఆహ్వానం, అధికారుల బాధ్యతల కేటాయింపు వంటి అంశాలను సమీక్షించారు. కార్యక్రమం ద్వారా సమానత్వం, విద్యా విస్తరణ, సామాజిక న్యాయం సందేశాలు ప్రజల్లో విస్తరించాలనుకున్న నిర్ణయం తీసుకున్నారు.సమావేశంలో ఎస్ఓ టు జి.ఎం కోటి రెడ్డి, ఏజీఎం జి.వి. మోహన రావు, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, లైజన్ ఆఫీసర్ బి. అనంత రామయ్య, డివైఎస్ఈ (సివిల్) కె. రాజా రామ్, ఎస్. షకినాల సమ్మయ్య, సనబోయిన శ్రీనివాస్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



